విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 19, జూన్ 2023

కమ్యూనిస్టు పోరాట ఫలితంగా రైల్వే సమస్యలకు గ్రీన్ సిగ్నల్


South Central Railway
D.Jagadeesh
Communist Party Of India (CPI)
Anantapuram-515001

విశాలాంధ్ర - గుంతకల్లు : ముందస్తుగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల సమస్యలు తెలుసుకొని రైల్వే స్టేషన్లు, రైళ్ల ఇబ్బందులను గుర్తించి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ నేతృత్వంలో గుంతకల్లు డిఆర్ఎం కి రైల్వే పలు సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. అయితే రైల్వే డిఆర్ఎం వెంకటరమణారెడ్డి స్పందించి బుధవారం గుత్తి గుంతకల్లు అనంతపురం తదితర రైల్వే సమస్యలపై పరిష్కరించేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమస్యలపై కమ్యూనిస్టు పోరాట ఫలితంగా రైల్వే స్పందించి సమస్యలు పరిష్కరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని నాయకులు తెలిపారు. డిఆర్ఎం జారీ చేసిన ఉత్తర్వులలో గుత్తి రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్ నెం.3,4 నిర్మాణంలో ఉంది. ఇది పూర్తయిన తర్వాత ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతాం. గుత్తి కోట ఒక హాల్ట్ స్టేషన్ మరియు గొడుగు రకం ప్లాట్‌ఫారమ్‌లో షెల్టర్‌లు ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం రైలు నెం.07655 ద్వారా గుంతకల్, తిరుపతి స్టేషన్ల మధ్య నడుస్తోంది. ఉదయం 6:45 గంటలకు గుంతకల్‌లో ప్రారంభమవు తుందని సమయ పాలనతో రైల్లు నడుపుతామని తెలిపారు. ప్లాట్‌ఫారమ్ నెం.2,3లో లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు ప్రక్రియలో ఉందన్నారు. సీనియర్ సిటిజన్ రాయితీ పౌరులు అనేది రైల్వే బోర్డుకు సంబంధించిన విధాన అంశం అని తెలిపారు. ధర్మవరం గేటు వద్ద అండర్ గ్రౌండ్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే రైల్వేశాఖకు ప్రతిపాదనలు పంపారని బోర్డు నుండి ఆమోదం కోసం వేచివున్నామన్నారు. ఈ విషయంపై డిఆర్ఎం స్పందించి ఉత్తర్వులు జారీ చేసినందుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ డిఆర్ఎమ్ కి వినతిపత్రం సమర్పించిన నాయకులు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - విడపనకల్లు : పాల్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని హావలిగి గ్రామంలో ఉరవకొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శేఖర్, సెబ్ ఇన్స్పెక్టర్ మారుతి రావు సిబ్బంది కలిసి గ్రామంలో విసిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సారా వల్ల అక్రమ కర్ణాటక మద్యం ఎవరైనా విక్రయించిన కేసులు నమోదు చేయబ డతాయని, ఇతర అసాంఘిక కార్యక్రమాలకుఎవరైనా పాల్పడవద్దని ప్రజలకు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలను విక్రయించిన అమ్మకాలు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఫేక్‌లోన్ యాప్ ద్వారా మోసపో వద్దని, బ్యాంకుల వద్ద నగదు జమ చేయనప్పుడు నగదు

ఉపసంహ రించుకు న్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని నగదు దొంగతనం కాకుండా జాగ్రత్త వహించాలని, దుకాణాల వద్ద యాజమానులు ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలుఏర్పాటుచేసుకోవాలని ప్రజలకు సూచించారు.

సైకోలను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం టౌన్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సైకోలను కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్టీఆర్ భవన్ నుంచి టీ సర్కిల్ వరకు ప్లకార్డులు, నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమర్నాథ్ అనే పదవ తరగతి బాలుని పెట్రోల్ పోసి దహనం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, సైకో పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా నీరు కారిపోయాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా దోపిడీలు, దొంగతనాలు, దౌర్జన్యాలు, అరాచకాలు, మహిళలపై అత్యాచారాలు పెంచిమెరిపోయాయన్నారు. అవగాహన ఉన్నవారు ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే ఎదురు దాడి విచ్చాసుపత్రిలో పాలు చేస్తూ ప్రశ్నించే వారిని గొంతు నొక్కడమే పనిగా పెట్టుకున్నారన్నారు. తలారి సత్యప్ప, గోవిందు, రోషన్ వలి, యాలేటి మనోహర్, బంట్రోతు మంజు,రాజారాం, తులసి, ముద్దులు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని శ్రీనివాసపురంలో ఉన్న శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమానికి ఆదివారము నందలపాడు, సన్యాసి మఠం కు చెందిన కేశం రెడ్డి వెంకట సుబ్బారెడ్డి, శ్రీదేవి దంపతులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమారుడు కేశం రెడ్డి ప్రవీణ్ రెడ్డి కి ఉద్యోగం వచ్చిన సందర్భంగా శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంనకు తన మొదటి జీతం నుండి 10వేలు విలువ చేసే వాటర్ ఫిల్టర్‌ను అందజేశామన్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని చెప్పిన పెద్దల మాటకు అనుగుణంగా కేశం రెడ్డి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యములు, అష్టైశ్వర్యములు, సిరి సంపదలు, సుఖ సంతోషాలు, ఉద్యోగ, వ్యాపార, అభివృద్ధి జరగాలని వృద్ధాశ్రమం వాసులు ఆకాంక్షించారు. కేశం రెడ్డి ప్రమోద్ రెడ్డి ఆశ్రమ నిర్వాహకు రాలు అనురాధ పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా ఫీజులు వసూలు చేయాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : ప్రైవేట్ కార్పొ రేట్ విద్యా సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ నిబంధ నలకు అనుగుణంగా ఫీజులు వసూలు చెయ్యాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యం.జిలాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిలాన్ మాట్లాడుతూ విద్య శాఖ అధికా రుల నిర్లక్ష్యం వల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు ఈ-టేక్న. ఐఐటి అనే బోర్డులు పెట్టుకొని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి వేలకు వేలూ ఫీజులు వసూలు చేస్తు న్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఫీజు నియం త్రణ చట్టాన్నిఎవ్వరూ పాటించడం లేదని ఆరోపించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపాలు వల్ల అధిక ఫీజులు వసూలతో పాటు పుస్తకాలు యూనిఫాం తదితర వస్తువులను కూడా వారి దగ్గరే కొనుగోలు చేయాలని వాటిని అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాలలను గుర్తించి అధికారులు చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.

జయం పురుషోత్తం దుర్మరణం

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు, టీడీపీ నేత జయం పురుషోత్తం (55) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి దైవ దర్శనానికి వెళుతుండగా కడప జిల్లా రాజంపేట సమీపంలో శనివారం రాత్రి పదిన్నర గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మనందరి లాగా సాదాసీదా భక్తులు కాదు ఆయన సంకల్పం ఉంటే కానిది ఏదీ లేదని నిరూపించాడు.కళ్యాణదుర్గం లోని ఆర్డిటి ఆసుపత్రి ఎదురుగా వెంకటేశ్వర స్వామి దేవాలయం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సృష్టికర్త అతనే జయం పురుషోత్తం. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా కళ్యాణ్ దుర్గం మాజీ సర్పంచ్ గా పనిచేసిన జయం సుబ్రహ్మణ్యం రెండో కుమారుడు జయం పురుషోత్తం. న్యాయవాదిగా రాజకీయాల్లో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న పురుషోత్తం రోడ్డు ప్రమాద రూపంలో మృతి చెందడం స్థానికులను కన్నీరు పెట్టించింది. ఇటీవల తన పెద్ద కూతురుకు వివాహం జరిపించిన పురుషోత్తం,భార్య పిల్లలు, వియ్యంకురాలుతో కలిసి తిరుపతి దేవదేవుడు వెంకటేశ్వర స్వామి దర్శనానికి శనివారం మధ్యాహ్నం 2.30కి కళ్యాణదుర్గంలో బయలుదేరారు. సాయంత్రం7 గంటలకు కడపలోని లిదేవుని గడపలి దర్శనం చేసుకుని, అక్కడే భోజనం చేసుకొని 8.30కి తిరుమలకు బయలుదేరారు. కడప జిల్లా రాజంపేట మండలంలోని రెడ్డిపల్లి చెరువు 2వ క్రాస్ వద్ద రాత్రి 10.39 గంటలకు పురుషోత్తం ప్రయాణిస్తున్న కారు టైరు పంచర్ అయింది. స్టెప్నీ మార్చుతుండగా కుటుంబ సభ్యు లంతా కారులోనే ఉన్నా... పురుషోత్తం మాత్రం కిందకు దిగి డ్రైవర్‌కు సహాయంగా సెల్‌ఫోన్ లైటింగ్ వేస్తూ టైరు మార్చుతున్నారు. ఈ సమయంలో వెనకనుంచి వస్తున్న కంటైనర్ లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వాహనంలో ఉన్న కుటుంబ సభ్యులంతా క్షేమంగా ప్రాణాలతో బయటపడ్డారు. డ్రైవర్‌కి కూడా చిన్నపాటి గాయాలు కూడా కాలేదు. వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో జయం పురుషోత్తం అక్కడికక్కడే మృతి చెందారని జయం సోదరులు జయం పనీంద్ర, జయ విశ్వనాథ్ బోరున విలపించారు. జయం పురుషోత్తం పార్థివ దేహం ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో కళ్యాణదుర్గం చేరుకోగా ఆయన అభిమానులు, బంధువులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, టీడీపీ నాయకులు, ఇతర రాజకీయ పార్టీ నాయకులు వచ్చి ఘనంగా నివాళులర్పించారు.

అప్పర్ భద్రా, నవలి ప్రాజెక్టుల నిర్మాణం బేషరతుగా ఉపసంహరించు కోవాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : కర్నాటకలో అప్పర్ భద్రా, మంత్రాలయం వద్ద నవలి ప్రాజెక్టులు నిర్మిస్తే రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సాగు త్రాగు నీరు పూర్తిగా కరువౌతుందని అక్రమ ప్రాజెక్టులను వెంటనే ఆపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శులు నారయణ స్వామి, మల్లికార్జునతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జాఫర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు రాయలసీమ రైతులను బలిచేస్తున్నారని పాలక ప్రభుత్వాలపై విరుచుకు పడ్డారు. జిల్లాలో అకాల వర్షాలతో రైతులు పూర్తిగా పంటలు నష్టపోయి అన్ని విధాలా నష్టాలు కష్టాలు చవిచూస్తుంటే వైసీపీ ప్రభుత్వానికీ చీమ కుట్టినట్లైనా లేదని ఏకరువు పెట్టారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన బడ్జెట్ లో కర్నాటక లో అప్పర్ భద్రా ప్రాజెక్టు నిర్మాణానికి 53 వేల కోట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే అప్పర్ భద్రా ప్రాజెక్టు 30శాతం పనులు అయినట్లు తెలుస్తోందని పూర్తి నిర్మాణం జరిగితే జిల్లా కు సాగు నీరు ప్రశ్నార్థకంగా మారుతుందని దుయ్యబట్టారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా గ్రామగ్రామాన రైతు గర్జన ప్రచార జాతా జరిగిందని ఆయా గ్రామాల్లో రైతులు ముఖ్య మంత్రి జగన్ పై విసిగి వేసారి పోతున్నారని ఎద్దేవా చేశారు. రైతులను గ్రామీణ ప్రాంతాల ప్రజలను చైతన్య పరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ అప్పర్ భద్రా, నవలి ప్రాజెక్టుల నిర్మాణాలను ఆపేందుకు ఈనెల 21న సమాయత్తం అవుతున్నామన్నారు. జిల్లా కు తుంగ భద్రా కాలువ ద్వారా 32 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా ప్రతి ఏటా కేవలం 19 నుండి 20టిఎమ్‌సిలు మాత్రమే వస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. హంద్రీ నీవా కాలువ ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే క్రమంలో 5వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామని, కాలువను వెడల్పు చేయడమే కాకుండా మరో సమాంతర కాలువ నిర్మిసామని చెప్పిన ముఖ్య మంత్రి నేడు ఇచ్చిన హామీని మరచి రైతు ద్రోహిగా చరిత్రకెక్కాడని విమర్శించారు. అయితే సీఎం జగన్ పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నాడని కర్నాటకలో అక్రమంగా చేపట్టిన అప్పర్ భద్రా ను అడ్డుకోలేని దుస్థితిలో ఉన్నాడని జిల్లా రైతులను గాలికి వదిలేశాడని తూర్పారబట్టారు. ప్రతి ఆయకట్టుకు నీరు అందిస్తామని చెప్పిన సీఎం జగన్ ఎక్కడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల కర్ణాటక ఎన్నికల నేపధ్యంలో అప్పటి బిజేపీ హయంలో కేంద్ర ప్రభుత్వం తన స్వలాభం కోసం అప్పర్ భద్రా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు 5 వేల 3 వందల కోట్లు బడ్జెట్ లో విడుదల చేసిందని అసహనం వ్యక్తం చేశారు. అప్పర్ భద్రా నిర్మాణం జరిగితే రాయలసీమ జిల్లాలకు చుక్క సాగునీరు దక్కదని, నవలి ప్రాజెక్టు నిర్మిస్తే త్రాగు నీరు దక్కదని విచారం వ్యక్తంచేశారు. బేషరతుగా అప్పర్ భద్రా , నవలి ప్రాజెక్టుల నిర్మాణాలను ఆపాలని డిమాండ్ చేశారు. వైసీపీ కి 151 మంది ఎమ్మెల్యేలు,31 మంది ఎంపి లు ఉన్నప్పటికీ అప్పర్ భద్రా, నవలి అక్రమ ప్రాజెక్టులను ఆపేవిధంగా పార్లమెంటులో గాని, అసెంబ్లీలో గాని ఒక్క మాట కూడా మాట్లాడలేదని పాలకులు దిష్టిబొమ్మల్లా తయారయ్యారని ఘాటుగా వ్యాఖ్యానించారు. జిల్లాలో అకాల వర్షాలతో రైతులు వరి, మిరప, ఆహార, వాణిజ్య పంటలతో పాటు ఉద్యాన పంటలు పూర్తిగా నష్టపోయారని దీంతో లక్షల రూపాయలు అప్పుల్లో కూరుకుపోయారని వెంటనే వారికి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఉరవకొండ నియోజక వర్గ పరిధిలో బిందు తుంపర సేద్యాలకు సంబంధించి 890 కోట్ల 60 లక్షల రూపాయలు విలువ చేసే పరికరాలు నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయని దీంతో రైతులు తమ భూములు బీళ్లు పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పర్ భద్రా, నవలి ప్రాజెక్టుల నిర్మాణాలు బేషరతుగా ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21 న జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతు గర్జన సభ నిర్వహించ నున్నామన్నారు. ఈ రైతు గర్జనకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, ప్రజా పద్దుల కమిటి చైర్మన్ పయ్యావుల కేశవ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, ఇతర ప్రతి పక్ష, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు హాజరౌతు న్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు,ప్రజలు గర్జనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామక్రిష్ణ, నారయణ స్వామి,కేశవ రెడ్డి, చిన్నప్ప యాదవ్,నాగరాజు, సంతోష్ కుమార్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రామాంజినేయులు పాల్గొన్నారు.

రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ అమలు చేయాలి

విశాలాంధ్ర - విడపనకల్లు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 23000 మంది గ్రామ రెవెన్యూ సహాయకు లకు పే స్కేల్ అమలు చేయాలని కోరారు. అంతేకాకుండా అర్హులైన వీఆర్ఏలకు రెవెన్యూ శాఖపరమైన పదవులలో ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను రెగ్యులర్ వీఆర్ఏలుగా గుర్తించాలని ఆదివారం ఏపీ జేఏసీ జిల్లా చైర్మన్ దివాకర్ వారికి వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరికిపాటి బ్రహ్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారాముడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లప్ప విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ బొబ్బరాజు, వెంకటేశ్వర్లు నాయకత్వంలో గత 92 రోజులుగా మహాధర్న జరిగిన సందర్భంగా ప్రభుత్వం వీఆర్ఏలు డిమాండ్ల పలు పరిష్కరించడమైనది. డీఏ 300 రూపాయలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. కరోనా టైంలో 10% జీతంలో కట్ చేసినటువంటి డబ్బులు వెనక్కి ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. వీఆర్ఏల డీఏ తో పాటు వీఆర్వో గ్రేడ్ 2కు సంబంధించిన అంశాలు తక్షణమే పరిష్కరిస్తామని హామీ లభించిందని వివరించారు. 180రోజులు మహిళ ఉద్యోగుల మేటర్నటీ లీవ్‌ను ప్రొబేషన్ సమయంలో డ్యూటీ పిరియడ్‌గా పరిగణిం చమని ఎల్లప్ప, రమేష్, ఓబులేసు, రాజు,నాగరాజు, సురేష్ ప్రభుత్వానికి కోరారు.

చికిత్స పొందుతూ శాంతమ్మ మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని బొల్లనగుడ్డం గ్రామంలో అతిసారవ్యాధితో అల్లాడుతున్నట్లు గ్రామస్థులు ఆందోళనకు గురవుతున్నారు. గత మూడురోజులుగా బాధపడుతున్నామని 15మంది బాధితులు బళ్లారి, రూపనగుడి, ప్రభుత్వ, ప్రైవేటు వైద్య శాలలో చికిత్స పొందారు. ఒకే ఇంట్లో నాగన్న గౌడ్, రుద్ర గౌడ్, శాంతమ్మతో పాటు మరొకరు బళ్లారిలోనే ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. రెండురోజుల క్రితం నాగన్నగౌడ్, రుద్రన్నగౌడ్ డిశ్చార్జ్ కాగా ఆ ఇంటికి సంబదించిన సభ్యులు శాంతమ్మ (26) అనే మహిళ ఆదివారం వేకువజామున బళ్లారిలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మరణించింది. అయితే ఆమె ఇంటిలో మొత్తం ఐదుమంది చికిత్స పొంచారు. వీరు అతిసారవ్యాధితో బారిన పడ్డారా.. లేదా ఫుడ్ పాయిజన్ జరిగిందా అని అధికారులు నిర్ధారించలేక "పోతున్నారు. గత మూడురోజులుగా బొల్లనగుడ్డం ప్రజలు అతిసార వ్యాధిన పడి అల్లాడిపోతున్నామని గ్రామస్థులు అన్నారు. పంచాయతీ, ఆర్ డబ్ల్యుఎస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గ్రామంలో పర్యటించి అపరిశుభ్రతకు చర్యలు చేపట్టి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే జిల్లా ఆహారభద్రత అధికారి రామచంద్ర త్రాగునీటి నమూనాలను తీసి ల్యాబ్కు పంపించడంతో నీరు బాగున్నాయని నివేదిక వచ్చినట్లు అధికారులు తెలిపారు. మరోసారి తాగునీటి నమూనాలను ల్యాబ్ కు పంపుతామంటున్నారు. గ్రామంలో ఒక్కసారిగి వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురై వివిధ అసుపత్రులలో చికిత్స పొందుతున్నట్లు దర్గాహొన్నూరు వైద్యులు అన్నారు. గ్రామంలో వైద్యశిబిరం ద్వారా 50 మందికిపైగా వైద్యసేవలు అందించినట్లు వైద్యసిబ్బంది తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కాలనీలో మహానంది (55) అనే వ్యక్తి ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. చిరు వ్యాపారంతో జీవనం సాగిస్తున్న మహానంది ఎప్పటి లాగే వ్యాపారం ముగించుకొని గత రాత్రి 10గం ఇంటికి చేరినట్లు అతని 2వ భార్య మహాలక్ష్మి తెలిపింది. తెల్లవారు జామున మూడు గంటల సమయంలో తనకు బాగోలేదని చెప్పాడని, తరువాత అక్కడే వరండాలో పడుకున్నడని, తాము కూడా అక్కడే పడుకున్నట్లు భార్య తెలిపింది. ఉదయం లేచి చూడగానే చనిపోయినట్లు గుర్తించమంది. కాగా మృతుడి మొదటి భార్య కూతుర్లు తన తండ్రి మరణంపై అనుమానం వ్యక్తం చేశారు. చెవిలోను, ముక్కులోను రక్తం వచ్చిందని. రెండవ భార్యే మరో వ్యక్తి ద్వారా ఏదో చేసి ఉంటుందన్నారు.. ఈ మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని వారు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ఉరవకొండ అర్బన్ సీఐహరినాథ్ మరియు పోలీస్ సిబ్బంది పరిశీలించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల కేంద్రంలోని సుంకలమ్మ కాలనీలో తాగునీటి సమస్య కోసం కాలనీవాసులు సచివాల యంలో మహిళలు నిరసన వ్యక్తం చేయడంతో ఆదివారం స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కాలనీకి తాగునీటికి సరఫరా చేశారు. ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది సమస్యలు ఉండటంతో వాటిని పరిష్కరించి యధాతథంగా తాగునీటిని సరఫరా చేశామని మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ ధనుంజయ తెలిపారు.

యోగా దినోత్సవం వేడుకల పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ : ఈనెల 21న జరిగే ప్రపంచ యోగా దినోత్సవం వేడుకలకు సంబంధించిన కరపత్రాలను ఆధ్యాత్మిక ధార్మిక యోగా సంస్థల సమాఖ్య ఆయుర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉరవకొండలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 21న ఉరవకొండ పట్టణంలోని పోలీస్ గ్రౌండ్ ప్రాంగణంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఖర్చు లేకుండా సహజ సిద్ధంగా సంపూర్ణ ఆరోగ్యం అందించే మన సనాతన ఋషులు మనకు అందించిన కళాత్మక జీవన విధానం యోగను వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వారి జీవితానికి అను సంధానం చేసుకుంటే ఆనందంగా,పరిపూర్ణ ఆయుస్సు తో జీవించవచ్చన్నారు. కావున ప్రజలందరూ ఈ యోగ దినోత్సవ వేడుకలలో పాల్గొని జయప్రదం చేయగలరు. ఈనెల 20న సాయంత్రం 5గం.కు పిల్లలకు, పెద్దలకు యోగ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగు తుందన్నారు. యోగాభిమానులు తప్పక ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు విజేతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ప్రభుత్వ ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి ఎస్ఎండి షఫీ,ఉరవకొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరినాథ్,ఎస్సై వెంకటస్వామి,యోగా గురువు వెంకట్,జై కిసాన్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగమల్లి ఓబులేసు,ఆయుర్ నిర్వహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కూడేరు : అరవకూరు గ్రామానికి చెందిన కురుగుంట చిన్నమలోవులు (65) వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో బహిర్భూమికి ఆరు బయట పొలాల్లోకి వెళ్లడం జరిగింది. అక్కడ గుండెపోటుతో మృతుడు పడి ఉండడంతో తోటలోకి వెళుతున్న రమేష్ అనే వ్యక్తి మృతుడు పడి ఉన్నాడని, అక్కడికి వెళ్లి చూసి మృతుడిని లేపుగా మృతుడు లేవకపోవడంతో ఊర్లో ఉండే వ్యక్తులకి పిలిసి చూసేసరికి మృతుడు అప్పటికే చనిపో వడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భార్య పిల్లలు గ్రామస్తులు కన్నీరు అయ్యారు. ఇలా గ్రామంలో రెండు సంవత్సరాలు వ్యవధిలో పదుల సంఖ్యలో గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందుతున్నారు. ఎందుకు జరుగుతుందోనని సంబంధించిన అధికారులకు తెలియపరిచినపట్టించుకోవడంలేదనిగ్రామస్తులు వాపోతున్నారు.

అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం టౌన్ : పశు బీమా రైతు అవగాహన సదస్సును మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీనివాసులు గుప్తా పేర్కొన్నారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపిన వివరాల మేరకు ఈ సదస్సు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం, బెలుగుప్ప మండలాల నుంచి డాక్టర్లు రైతుల హాజరవుతున్నారని, సంవర్ధక శాఖ సహాయకులు గోపాలమిత్రులు ఆఫీస్ సబార్డినేటర్స్ ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

విశాలాంధ్ర- రాప్తాడు : గత టీడీపీ ప్రభుత్వం 2014-19వరకు చేసిన పాలనలో అభివృద్ధి కార్యక్రమాలను బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్దామని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్ర ఈనెల 29న రాప్తాడు నియోజకవర్గంలో కొనసాగనుందన్నారు. దీనిపై ఆదివారం పార్టీ నాయకులతో పరిటాల సునీత సమావేశం నిర్వహించారు. ఈనెల 29వ తేదీన నియోజకవర్గంలోని రామగిరి మండలం పేరూరులో ప్రారంభమై కనగానపల్లి మీదుగా రాప్తాడు మండల కేంద్రం వరకు కొనసాగుతుందన్నారు. రాప్తాడులో రచ్చబండ కార్యక్రమం, అదే రోజు రాత్రి పల్లెనిద్ర ఉంటుందన్నారు. మరుసటి రోజు బస్సు యాత్ర అనంతపురం నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందన్నారు. పరిటాల సునీత మాట్లాడుతూ టీడీపీ ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ బస్సు యాత్ర ఉంటుందన్నారు. నియోజకవర్గంలో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీరు,పేరూరు డ్యాంకు నీరు అందించడంలో భాగంగా మంజూరైన ప్రాజెక్టు అలాగే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అది మరుగున పడిన తీరు, జాకీ పరిశ్రమ వెనక్కి వెళ్లిపోవడం వలన జరిగిన నష్టం గురించి వివరిస్తామన్నారు. గ్రామాల్లో రోడ్ల పరిస్థితిపై, నాలుగేళ్ళలో నియోజకవర్గంలో జరుగుతున్న దౌర్జన్యాలు, భూదోపిడీలు, జగన్ ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు పెరగడంపై ప్రజలకు వివరిస్తామన్నారు. రెండు రోజుల్లో పూర్తిస్థాయి రూట్ మ్యాప్ వస్తుందని బస్సుయాత్ర వెళ్లే మార్గంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చేలా ప్రణాళిక చేయాలని నాయకులకు సూచించారు.

విద్యుత్ మెయిన్ వైర్లు తెగి తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండల పరిధిలోని దర్గాహొన్నూరు గ్రామంలో విద్యుత్ మెయిన్ వైర్లు తెగి ఆదివారం పెను ప్రమాదమే తప్పింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామ శివారులోని మురుడప్ప బలిజ బొగ్గప్పల పొలాల్లో 32 కెవి విద్యుత్ వైర్లు తెగిపోయాయి. దీంతో అక్కడ ప్రదేశంలో మనుషులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం జరిగింది. పెంచుకున్న మూడు కుక్కలు ఆ విద్యుత్ వైర్లను తాకి అక్కడికక్కడే మృతి చెందాయి. రైతులు, వ్యవసాయ కూలీలు ఆ ప్రదేశంలో ఉండి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేదని అన్నారు. విద్యుత్ వైర్లు చాలా అధ్వానంగా ఉన్నాయని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడు మాసాల క్రితం విద్యుత్ వైర్లు తెగి వ్యవసాయ మహిళ కూలీలు ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. అయినా అధికారులు విద్యుత్తు లైనులు మార్చడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. లైన్లో మొత్తం డామేజ్‌లో ఉన్నాయని తెలిపారు. కుక్కల స్థానాల్లో మనుషులు ఉండి ఉంటే ప్రమాదం ఏ రకంగా ఉండేదో ఊహించుకోవాలన్నారు. ఇప్పటకైనా అధికారులు స్పందించి మరో ప్రమాదాలు ఇలాంటి చోటు చేసుకోకుండాతగినజాగ్రత్తలుతీసుకోవాలనిగ్రామస్తులు కోరుతున్నారు.

సీఎం సహాయనిధి చెక్కును అందజేత

విశాలాంధ్ర - విడపనకల్లు : సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కును ఆదివారం నియోజకవర్గ ఇన్చార్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి బాధితునికి అందించారు. అనంతపురం నగరంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. విడపనకల్లు మండలం పాలికి గ్రామానికి చెందిన కె. నిరంజన్ అనే వ్యక్తికి రూ.3.50 లక్షలు మంజూరైంది. దింతో గ్రామ నాయకులు చిన్న వెంకటేసులు, దేవేంద్ర, శ్రీనివాసులు, బోయ వెంకటేసులు, బోయ గోవిందు, బండయ్యా, లోకన్న ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి లబ్ధిదారునికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాజీ ఎమ్మెల్యేని సన్మానించారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయనిధి కింద ప్రభు అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిది ఆపద్భందులా ఆదుకుంటుందని అన్నారు.

రహదారి భద్రత నియమాలతో ప్రాణాలకు రక్షణ

విశాలాంధ్ర-రాప్తాడు : జాతీయ రహదారిపై ప్రయాణించేటప్పుడు భద్రతా నియమాలు పాటించడం వలన ప్రాణాలను రక్షించుకోవచ్చు అని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. అనంతపురం రూరల్ డిఎస్పీ వెంకట శివారెడ్డి ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణకు మీ ప్రాణం మాకు ముఖ్యం అనే నినాదంతో రాప్తాడు మండల పరిధిలోని రాప్తాడు వై జంక్షన్, ప్రసన్నాయపల్లి సమీపంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న 44వ జాతీయ రహదారి పక్కన ఆదివారం సూచిక బోర్డులను ఏర్పాటు చేయించారు. ద్విచక్ర వాహన దారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని తక్కువ వేగంతో ప్రయాణించాలన్నారు. ప్రయాణించాలన్నారు. నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించేవారు సీటు బెల్టును కచ్చితంగా ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు.వాహనాల్లో అధికలోడు వేయడం వల్ల క్రమం తప్పి ప్రమాదాలు జరిగేఅవకాశంఉందన్నారు. ఎస్ఐతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 19, జూన్ 2023

విద్యుత్ కోతలతో ప్రజలు అవస్థలు

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా కేంద్రంలో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని అపార్ట్మెంట్లో ఉన్న వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తికి నిత్యం వేల సంఖ్యలో విదేశీ భక్తులు బాబా మహా సమాధి దర్శనార్థం విచ్చేస్తుంటారన్నారు. పుట్టపర్తి ప్రాధాన్యత ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ కోతలు విధిరించరాదని, ప్రభుత్వం ప్రత్యేక జి ఓ విడుదల చేసిందన్నారు. ప్రజలు అపార్ట్మెంట్ లిఫ్టులు పనిచేయక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వృద్ధులు అపార్ట్మెంట్ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా పంపిణీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో

విద్యుత్ కోతలతో వోల్టేజ్ సమస్యతో ప్రజలు నరకయాతన చెందుతున్నారన్నారు. వేసవి కావడంతో విద్యుత్ కోతలతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారన్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని, గంటల కొద్దీ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇళ్లలో ఉండలేక, బయటకు రాలేక నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యుత్ కోతలు ఆపాలని లేకపోతే సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఏఐటియుసి లోకి చేరిన ఆశా కార్యకర్తలు

విశాలాంధ్ర - ముదిగుబ్బ : నేడు ముదిగుబ్బ మండల కేంద్రంలో ఏఐటీయూసీ లోకి చేరిన ఆశా కార్యకర్తలు,కార్యకర్తల సమస్యల సాధనకు నిరంతర కృషి చేస్తామని ఆ పార్టీ మండల నాయకులు చల్లా శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ముదిగుబ్బలో జరిగిన సిపిఐ పార్టీ అనుబంధ సంస్థ అయినా ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో మండలంలోని 20 మంది ఆశా కార్యకర్తలు సిఐటియుసి నుంచి, ఏఐటియుసి లో చేరారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి నాగవేణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఏఐటీయూసీ తీర్థం పుచ్చుకున్నారు. నాగవేణి మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఆశా కార్యకర్తల వివిధ సమస్యల పరిష్కారం మున కు తాము తీవ్రంగా కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా మండలంలో కూడా ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు స్థానిక ఏఐటియుసి నాయకుల సహకారంతో అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఏఐటియుసి స్థానిక నాయకులు గుంజేపల్లి కృష్ణయ్య,తిప్పయ్య,రామకృష్ణ, ఆదెప్ప,శ్రీరాములు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల కమిటీ ఎంపిక...... ఈ సందర్భంగా ఏఐటియుసి ఆశ వర్కర్ల కమిటీని పార్టీ నాయకులు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ మేరకు ఏఐటియుసి ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలిగా ఎం.గాయత్రి, ఉపాధ్యాక్షురాలిగా ఎన్.కుమారి,కార్యదర్శిగా డి.అనురాధను ఎంపిక చేసినట్లు ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి నాగవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ కమిటీ సభ్యులుగా ఎంపికైన వారిని సిపిఐ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు వారికి అభినందనలు తెలియజేశారు.

విద్యార్థి ఉన్నత లక్ష్యముతో ముందుకెళ్లాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పాఠశాలలో చదివే విద్యార్థులందరూ

కూడా ఒక లక్ష్యంతో ముందుకు వెళితే విజయం తప్పక సాధించవచ్చునని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదివారం మాట్లాడుతూ నేడు ప్రభుత్వం విద్యార్థులందరినీ కూడా చక్కటి విద్యను అభ్యసించేందుకు జగనన్న ఆణిముత్యాలు అనే కార్యక్రమం విద్యార్థుల పాలిట వరం లాగా మారిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో శనివారం నిర్వహించిన జగనన్న అనంత ఆణిముత్యాలు కార్యక్రమంలో మా మోడల్ స్కూల్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జి. ఆదిశంకర్-586 మార్కులు తో ప్రథమ, ఇదే మార్కులతో ఎం మురళీకృష్ణ ప్రథమ, కే. కృష్ణ తులసి 585 మార్కులు ద్వితీయగా, ఎన్ నందిని 583 మార్కుల తో తృతీయ స్థానంలో నిలిచారు. ప్రథమలో ఇద్దరికీ ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు, రెండవ స్థానంలో వచ్చిన విద్యార్థినికి 30, 000రూ .లు,మూడవ స్థానంలో వచ్చిన విద్యార్థికి 15 వేల రూపాయలు నగదు తో పాటు ప్రశంస పత్రము, మెమెంటోను కలెక్టర్ అరుణ్ బాబు, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి చేతులమీదుగా మా విద్యార్థులు అందుకోవడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ- రంగస్వామి, ఆర్డీవో భాగ్యరేఖ పాల్గొన్నారు. అనంతరం ఈ విద్యార్థులను మోడల్ స్కూల్ హెచ్ఎం పద్మశ్రీ తో పాటు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థులు, పాఠశాల కమిటీ అందరూ కలిసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

దెబ్బతిన్న మరువ కట్ట పరిశీలన

విశాలాంధ్ర-రొద్దం: రొద్దం పెద్ద చెరువు మరువకట్ట గత సంవత్సరం

కురిసిన భారీ వర్షాలకు దెబ్బతినడం విధితమే. రైతులు, గ్రామస్తులు పలమార్లు స్థానిక ఎమ్మెల్యే కు, అధికారుల దృష్టి తీసుకువెళ్తే ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ జిల్లా కలెక్టర్ దృష్టికి, ఇరిగేషన్ ఎస్ఈ దృష్టికి సమస్యను పరిష్కరించాలని కోరగా 30 లక్షల రూపాయలు నిధుల మంజూరు చేయించడం జరిగింది. టెండర్లు ఆలస్యం కావడంతో వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని చిన్నకోడపల్లి మరువ మరమ్మత్తులను ఇదే సందర్భంగా పెద్దకొడపల్లి చిన్నకోడపల్లి గ్రామస్తులు రాకపోకలకు చెరువు కట్ట దారి ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి గుంతలను పూడ్చివేసేందుకు వేసేందుకు పరిశీలించి జెసిబి ద్వారా పనులు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జేఈ లక్ష్మీనారాయణ, స్వచ్ఛంద రాష్ట్ర డైరెక్టర్ బి నారాయణ రెడ్డి, నాయకులు పెద్ద కోడి పల్లి నరసింహులు, మాజీ డీలర్ రాము పాల్గొన్నారు.

మున్సిపల్ ఈఈ.సూర్య కృష్ణారావు బాధ్యతలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మున్సిపల్ గా సూర్య కృష్ణారావు

బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎన్సి పబ్లిక్ హెల్త్ తాడేపల్లి- గుంటూరు ద్వారా ఉత్తర్వులు అందాయి. ఇంతకు మునుపు ఉన్న సత్యనారాయణ అనారోగ్య కారణాల వలన సెలవు పై వెళ్లడం జరిగింది. తదుపరి ఎఫ్ఎసి-ఈఈ గా సూర్య కృష్ణారావు విధులు కొనసాగిస్తారు. అనంతరం సూర్య కృష్ణారావు మాట్లాడుతూ ధర్మవరం మున్సిపల్ అభివృద్ధికి పాటుపడతానని, ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగముతో పాటు వివిధ విభాగముల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థి మృతికి కారణమైన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం : రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం రాజోలులో శనివారం వైసిపి అల్లరి మూకలు.. అమర్నాథ్ గౌడ్ అనే బిసి బాలుడిని గంజాయి మత్తులో సజీవ దహనం చేసి మృతికి కారణమైన వారిని వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ హిందూపురం పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇర్షాద్, ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్,ఉపాధ్యక్షులు భోగం వినోద్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పసిబాలుడైన అమర్నాథ్ గౌడ్ పై ఇటువంటి సజీవ దహన కార్యక్రమాలు చేయడం చాలా బాధాకరమని, రౌడీ గూండాలు అయిన వైసీపీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్, కార్యదర్శి చెన్నూరు నారాయణస్వామి, బిల్లే రామకృష్ణ ,తిరుపాలు, రాజా, వికాస్,నాగేంద్ర, సాయి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: చిలుమత్తూర్ మండల పరిధిలోని కోడూరు తోపు 44వ జాతీయ రహదారిలో ఆదివారం ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ దుర్గేష్ (25)మృతి, వీరయ్య కు తీవ్ర గాయాలు అయిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ధర్మవరానికి చెందిన దుర్గేష్ వీరయ్య ఇరువురు అనంతపురం వైపు ద్విచక్ర వాహనం లో వెళుతూ ఉండగా ఈ క్రమంలో రహదారిలో వెనకవైపు నుండి లారీ ఢీకొనడంతో దుర్గేష్ అక్కడికక్కడే మృతి చెందారు. వెనుక ఉన్న వీరయ్య తీవ్ర గాయాల పాలు అయ్యారు. దీంతో వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం బాగేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై, సబ్ కలెక్టర్ కార్తీక్ కు ఇటీవల సిపిఐ నాయకులు వినోద్ కుమార్ , గోవిందరెడ్డి, జయచంద్ర బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని, ఈ రహదారిలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. అంతలోనే, ఇలా జరిగిందంటూ స్థానికులు వాపోతున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - కదిరి : కదిరి పట్టణంలో టవర్ క్లాక్ నందు రాణి పేట

ప్రాథమిక పాఠశాలలో చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సివి మదన్‌కుమార్ ఆధ్వర్యంలో శాంతిరాం హాస్పిటల్ నంద్యాల వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి గుండె మరియు మోకాళ్ళ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి కదిరి డిఎస్పి మేడం శ్రీలత కంటి వైద్య నిపుణులు రమణయ్య, రామకృష్ణ, కదిరి అర్బన్ సీఐ మధు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. గుండె మరియు మోకాళ్ళ శిబిరానికి 200 మంది, గుండెకు 80 మంది, మోకాలు శస్త్ర చికిత్సకు, 60 మంది కంటి లేజర్ ఆపరేషన్ కొరకు నంద్యాలకు పంపడం జరిగిందని డాక్టర్ మదన్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరము ప్రతి మూడో ఆదివారము కదిరిలో నిర్వహిస్తామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పృథ్వి, సెక్రటరీ తాయి నితిన్, ఎన్జీవో సభ్యులు భాష, కొమ్ము భాస్కర్, అహ్మద్, శాంతిరాం హాస్పిటల్ క్యాంప్ ఇంచార్జ్ సురేష్, డెంటల్ డాక్టర్ బాబా ఫక్రుద్దీన్, గణేష్, కర్ణాటక బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

వైసీపీ నాయకులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పరిగి: పదవ తరగతి విద్యార్థిని నిర్దాక్షిణ్యంగా హత్య చేసిన వైసిపి గుండాలను కఠినంగా శిక్షించాలని సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు, పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జి బికె.పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం నాడు పెనుగొండ నియోజ కవర్గం పరిగి మండలంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెనుగొండ నియోజకవర్గం ఇంచార్జ్ బి.కే.పార్థసారథి పర్యటిం చారు. ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఉప్పల వారి పాలెంలో పదవ తరగతి విద్యార్థి ని నిర్దాక్షిణ్యంగా హత్య చేసిన వైసిపి గుండాలను వెంటనే కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ పైడేటి నాగప్ప, మాజీ ఎంపీపీ సత్యనారాయణ లను వారి స్వగృహాల నందు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టి లక్ష్మిరెడ్డి, మాజీ జెడ్పిటిసి నంజుండప్ప, వాల్మీకి సాధికార రాష్ట్ర కమిటీ సభ్యుడు ఈశ్వర్, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి శేఖర్, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గంలో అమర్నాథ్ అనే బాలుడిని సజీవ దహనానికి కారకులైన వైసిపి సైకోలను శిక్షించాలనీ, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా దోపిడీ దౌర్జన్యం, అరాచకాలు ఎక్కువైపోయాయని విమర్శించారు. ప్రశ్నిస్తే ఎదురు దాడికి దిగుతూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. ఇటువంటి సైకో ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని, జగన్ ప్రతి చర్య ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అమర్నాథ్ కుటుంబానికి న్యాయం జరిగేలా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

చేనేత కార్మికులను ఆదుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం : నేడు ధర్మవరంలో చేనేత వృత్తిని నమ్ముకుని వందల సంఖ్యలో చేనేత కార్మికులు జీవిస్తున్నారని, ప్రస్తుతం పవర్ లూమ్స్ రావడం వల్ల చేనేత పరిశ్రమ కుంటుపడడంతో మా జీవన ప్రమాణం ప్రశ్నార్థకమై అయిందని, చేనేత పరిశ్రమను రక్షిస్తూ, చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ ఆదివారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వగృహములో ఆదివారం చేనేత కార్మికులు శ్రీనివాసులు, లోకేష్, కృష్ణప్ప, వెంకటనారాయణ లతోపాటు దాదాపు 40 మంది చేనేత కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం చేనేత కార్మికులు తాము పడుతున్న కష్టాలను వివరంగా చిలకం మధుసూదన్ రెడ్డికి తెలియజేశారు. ముడి సరుకులు విపరీతంగా పెరిగిపోయాయని, గత ఆరు నెలల నుండి పనిచేయడానికి పని లేదని, అరకొర చేసిన దానికి కూడా కూలి లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, పవర్ లూమ్స్ లో తయారయ్యే చీరలు హ్యాండ్లూమ్ పేరు చెప్పి అమ్మకాలు జోరుగా జరగడంతో మా ఉపాధి కోల్పోతున్నామని, తాము అప్పుల పాలవుతున్నామని, మాకు ఆత్మహత్యలే శరణ్యమని బాధను వ్యక్తం చేశారు. చేనేత రిజర్వేషన్ చట్టంలో పవర్లూమ్స్ యజమానులు ఉల్లంఘించి, చట్టాన్ని అతిక్రమించి, విచ్చలవిడిగా పవర్లూమ్స్ ఏర్పాటు చేసుకొని, పట్టు చీరలు తయారు చేయడం ఎంతవరకు న్యాయమని వారు అడిగారు. ఈ సమస్యపై ప్రజాప్రతినిధులకు సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా కూడా పట్టించుకున్న పాపాన పోలేదని వారు వాపోయారు. తదుపరి చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలను మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లి, చేనేత పరిశ్రమను కాపాడుకునేలా పోరాటాలు చేసి, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని, చేనేత సమస్యలు అన్ని తీర్చడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు.

రాష్టంలో రాక్షస పాలన సాగుతుంది

విశాలాంధ్ర - కదిరి : రాష్ట్రంలో రాక్షస పాలన పాలన సాగుతుందని భవిష్యత్ టీడీపీ దే నని టిడిపి తాలూకా ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పీవీఆర్ ఫంక్షన్ హాల్లో భవిష్యత్ గ్యారెంటీ పేరుతో తాలూకా పరిధిలోని టీడీపీ శ్రేణులతో చర్చవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం నియోజకవర్గ ప్రోగ్రాం పరిశీలకులు హరి ప్రసాద్, కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలన అస్తవ్యస్తంగా సాగుతుందని, వైకాపా ప్రభుత్వంపై ప్రజలలో పూర్తి వ్యతిరేకత ఉందన్నారు. భవిష్యత్ తరం టిడిపిదే నని పార్టీ శ్రేణులకు తెలిపారు. అధికారంలోకి రాకముందు వైసీపీ అనేక హామీలను ఇచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ధనార్జన ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఇటువంటి పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను టీడీపీ శ్రేణులు విస్తృతంగా ప్రజల్లో తీసుకువెళ్లాలని టిడిపి శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. మినీ మేనిఫెస్టో విడుదల చేశారు. 18 ఏళ్లు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద ఏడాదికి 15వేలు, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది

పిల్లలు ఉన్నా ఏడాదికి 15000 రూపాయలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలకు టికెట్ లేని ప్రయాణం, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల ఆర్థిక సాయం, ఏపీలోనే నిరుద్యోగంలో 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగి ఇవ్వగలం నిధి నుండి నెలకు 3వేలు, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల ఆదుకుంటామని, మంచినీటి పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ వంటి పథకాలను అమలుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు పర్వీన్ భాను, బండారు మనోహర్, ఆల్ఫా ముస్తఫా, అంజనప్ప నాయుడు, అహ్మద్ అలీ, చంద్రశేఖర్, డైమండ్ ఇర్ఫాన్, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదికలో బాగ స్వాములు కండి

విశాలాంధ్ర-ధర్మవరం : జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరి ప్రజాసైన్స్ ఉద్యమంలో భాగస్వాములు కావాలని స్పందన హాస్పిటల్ డాక్టర్ బషీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని సూర్య హై స్కూల్లో ఆదివారం జెవివి సభ్యత్వ గోడపత్రికలను బషీర్ తో పాటు జెవివి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బషీర్, రాష్ట్ర కార్యదర్శి మహేంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషులు మాట్లాడుతూ విద్యార్థులు, సైన్స్ ఉపాధ్యాయులు, సైన్స్ అభిమానులు జెవివి లో సభ్యులుగా చేరితే ఎన్నో ప్రయోజనాలు ఉన్నవని తెలిపారు. మనిషి ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించలే శక్తి కేవలం మనిషికే ఉందని, ఆ సమస్యలకు పరిష్కారాలు కూడా సమాజములోనే ఉంటాయని తెలిపారు. సామాజిక అంశాల విశ్లేషణ, అధ్యయనాలను, శాస్త్రీయ హేతువాద దృక్పథంతో చేసే ఆలోచనని, ప్రజానికములో పోద్రి చేయాలన్న ఆశయంతో పని చేసే ప్రజాసైన్స్ ఉద్యమ మే జన వేదిక అని తెలిపారు. హేతు విరుద్ధ శక్తుల పట్ల ప్రజలను నిరంతరము అప్రమత్తం చేయడమే

మా కర్తవ్యం అని తెలిపారు. నేడు శాస్త్ర విజ్ఞానం అనేక రూపాల లో దూసుకుపోతున్న, మధ్యయుగాల చాందస భావాలు, ప్రజానీకాన్ని విజ్ఞాన ఫలాలను అందుకోనీకుండా చేస్తున్నాయని మండిపడ్డారు. ఒక మానవీయమైన, న్యాయమైన, శాస్త్ర సమ్మతమైన సమాజాన్ని కోరుకునే జ్ఞాన విజ్ఞాన వేదిక, ప్రజల వైపే నిలబడి, వికేంద్రీకృత అభివృద్ధి కొరకై తనదైన రీతిలో స్పందిస్తున్నదని వారు తెలిపారు. నేటి సమాజంలో పాత, కొత్తల మధ్య సత్యము, అసత్యమల మధ్య పోరాటం నిరంతరం కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి నరేంద్ర, లోకేష్, సురేష్, నాగేంద్ర, మల్లికార్జున, వాసు, కుమార్, కలందర్, పర్వతయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - బుక్కపట్నం: ప్రజా సమస్యల పరిష్కారమే కోసమే గడపగడపకు మన

ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకి మన ప్రభుత్వం భాగంగా రెండవ రోజు మండల కేంద్రంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ నాలుగు సంవత్సరాల పాలనలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలవుతున్న పథకాలను గురించి ప్రజలకు వివరించి ప్రజా సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సామాన్యుడికి ప్రజా సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి ఉద్దేశమని కనుగుణంగానే ప్రజా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వంకు దక్కుతుందని తెలిపారు. సర్పంచ్ నాగలక్ష్మి రాజు, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ పార్వతి, సింగల్ విండో అధ్యక్షులు రామలింగారెడ్డి , కన్వీనర్ సుధాకర్ రెడ్డి, నాయకులు వెంకటేష్,పతాంజలి, నాగభూషణం, నారాయణస్వామి, మహేష్ ,మల్లికార్జున, నగేష్, వివిధ శాఖల అధికారులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వర్షం కోసం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఎన్ పీ కుంట: వరుణ దేవుడు కరుణించి మంచి వర్షాలు కురవాలని గోవిందరాజులపల్లి గ్రామస్తులు ఇరుగలమ్మ అమ్మవారికి ఆదివారం గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు రాకపోతే గ్రామ దేవత అయిన ఇరుగలమ్మను అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గండిమడుగు కెళ్ళి అక్కడ ఒకరోజు బస చేసి మరుసటి రోజు అమ్మవారికి స్నానం ఆచరించి మొక్కుబడులు తీర్చుకొని సొంత గ్రామానికి బయలుదేరుతామని గ్రామ పెద్దలు వివరించారు. ఇరుగలమ్మ తల్లిని గండిమడుగు వెళ్లి వచ్చిన ప్రతిసారి సకాలంలో వర్షాలు కురవడంతోపాటు మంచి దిగుబడులు వస్తాయని రైతులు, భక్తుల నమ్మకం. ప్రతి ఏడాది జూన్ మాసంలో శనివారం రాత్రి అక్కడికి చేరుకొని ఆదివారం మొక్కుబడులు తీర్చుకొని నంబుల పూలకుంట, బందారు చెట్లపల్లి అమ్మవారికి పూజలు చేసుకుంటూ సొంత గ్రామం అయినా గోవింద రాజుల పల్లికి చేరుకోవడం జరుగుతుందన్నారు. వైసీపీ సింగల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, పిల్లలు,మహిళలు పాల్గొన్నారు.

సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఈ నెల 10వ తేదీన సిపిఎం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి.. ఇంతియాజ్, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు.. పోలా రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అతి చిన్న వయసులోనే చురుగ్గా ఉంటూ, ఎన్నో పోరాటాలు సల్పీ ,ప్రజల వద్ద మంచి గుర్తింపు పొందిన నామాల నాగార్జునను పట్టణ సిపిఎం కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. అనంతరం నామాల నాగార్జున మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష స్థాయి నుండి జిల్లా అధ్యక్ష సాయి వరకు నాలుగు సంవత్సరాలు పాటు పనిచేస్తూ క్రమశిక్షణతో తన పని విధానాన్ని పార్టీ గుర్తించి, నన్ను పట్టణ కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. పట్టణ కార్యదర్శిగా పట్టణ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని, చేనేత, పేద బడుగు బలహీన వర్గాల కోసం సమస్యల పరిష్కారానికి పోరాడుతానని తెలిపారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని ప్రజా వ్యతిరేక పనులపై ప్రభుత్వంపై పోరాటాలు సల్పుతానని తెలిపారు. ఈ సందర్భంగా జే. పెద్దన్నకు, ఎస్హెచ్ భాష, ఆదినారాయణ, వెంకటస్వామి, హరి, సన్నప్పయ్య, సురేష్, తదితర నాయకు కు, ప్రజా సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

దళితులపై దాడులు అరికట్టాలి

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ రహదారులు భవనాల

అతిథి గృహంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దండు వీరయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దళితుల మీద దాడులు భూకబ్జాలు, అత్యాచారాలు మునుపు ఎన్నడూ లేని విధంగా జరుగుతున్నాయి. ఈ సంఘటనలపై ప్రభుత్వం చీమకుట్టినట్లుగా నైనా భావించడం లేదు. అదేవిధంగా గత మూడు దశాబ్దాలుగాఎస్సీ ఉప కులాలను వర్గీకరించాలని, ఎన్నో ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం ఉదాసీనత చూపుతున్నది. కానీ ఇతర కులాలను ఎస్సీ జాబితాలో చేర్చడానికి చూపుతున్న చొరవా వర్గీకరణకు చూపడం లేదు అని తెలియజేస్తూ నేటి నుండి వర్గీకరణ అంతిమ లక్ష్యంగా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఎమ్మార్పీఎస్ సోదరులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం దండు వీరయ్యను, బెంగళూరు లక్ష్మీనారాయణనీ గ్రామ, డివిజన్, స్థాయి నాయకులు ఘనంగా సన్మానించారు. రామకృష్ణ, శ్రీనివాసులు,కాంతా రాజు, రవి, రామాంజనేయులు, గంగన్న, గంగాధర్, వెంకటేశులు, పాల్గొన్నారు.

చదువులో విజయాన్ని సాధించండి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతిభా పురస్కారాలతో విద్యార్థులు



చదువులో మరింత ముందుకు వెళ్లి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తొకటవీర క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు బండారు ఆదినారాయణ, కార్యదర్శి శంకర యుగంధర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో తొగట కులస్తులైన పదవ తరగతి విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచారు. ఈ సందర్భంగా పురస్కారాల, అవార్డుల అభినందన సభను ఏర్పాటు చేశారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ చదువులో ఒక లక్ష్యంతో ముందుకు వెళితే అపజయాలు ఉండవని, తాము ఇచ్చే ఈ పురస్కారాల నగదుతో మరింత చదువుకు పదును పెట్టాలని తెలిపారు. నేటి సమాజంలో చదువుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఎన్ని కష్టాలు వచ్చినా, సమస్యలను ఎదుర్కొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మొదటి ర్యాంకు పదివేల రూపాయల ప్రకారం ఇద్దరికీ, అలాగే రెండవ ర్యాంక్ లో ఉన్నవారికి 6000 ప్రకారం 22 మందికి, మూడవ ర్యాంకు లో 5000 రూపాయల ప్రకారం 14 మందికి, పురస్కార అవార్డుతో పాటు నగదు, ప్రశంసా పత్రములను అందజేయడం జరిగిందన్నారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు దాసరి మంజునాథ్, మాయకుంట్ల సత్యనారాయణ, గట్టు నాగభూషణం, బంధనాదం వెంకటరమణ, నీలూరు సత్యనారాయణ,చట్ట భాస్కర నారాయణ, పామిశెట్టి వెంకటేష్, బీరే శ్రీరాములు, పూజారి నారాయణ,దాసరి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.